


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శుక్రవారం,
జూలై 25, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-

# పార్లమెంటులో పోరాడండి

## బీసీ రిజర్వేషన్ బిల్లులపై కాంగ్రెస్ ఎంపీలకు సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి



తనతోపాటు, మంత్రులు, పార్టీ ఎమ్మెల్యేలు జంతర్ మంతర్ వద్ద పోరాడతామని వెల్లడి

రాష్ట్రంలో కులగణన సర్వేకు సంబంధించి మా వద్ద 88 కోట్ల పేజీల డేటా ఉంది

తెలంగాణ సర్వే దేశానికే రోల్ మోడల్..ఇది 'రేర్' సర్వే

సర్వే ప్రకారం తెలంగాణలో బీసీలు 56.36 % ఉన్నారు

3.9% మంది తమది ఏ కులం కాదని ప్రకటించుకున్నారు.. ఇదొక సరికొత్త పరిణామం

న్యూఢిల్లీ: రాహుల్‌గాంధీ హామీ మేరకు తమ ప్రభు త్వం కుల గణన చేసి, ఆ మేరకు బీసీలకు 42 శాతం రిజ ర్వేషన్లు కల్పించే బిల్లులను శాసనసభలో ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి పంపించిందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆ బిల్లులను లోక్‌సభ, రాజ్యసభల్లో ఆమోదింపజేసేందుకు రాహుల్‌గాంయ్ధీ, ఖర్గే నాయకత్వంలో కాంగ్రెస్ ఎంపీలు పోరాడాలని విజ్ఞప్తి చేశారు. తాను, తన మంత్రులు, పార్టీ ఎమ్మెల్యేలందరం జంతర్‌మంతర్ వద్ద పోరాడతామని చెప్పారు. తెలంగాణలో తమ ప్రభుత్వం ఇంటింటికీ తిరిగి ప్రజల స్వీయ ధ్రువీకరణ పత్రంతో సేకరించిన సామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ కుల సర్వే దేశానికే రోల్‌మోడల్ అని అన్నారు. ఈ సర్వేకు సంబంధించిన 88 కోట్ల పేజీల డేటా తమ వద్ద ఉందన్నారు. తెలంగాణ ప్రభుత్వం బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు, విద్యా, ఉపాధి రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ శాసనసభలో ఆమోదించిన బిల్లులపై..ఢిల్లీ ఏఐసీసీ కార్యాలయంలో గురువారం సాయంత్రం పార్టీ ఎంపీలకు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చిన సందర్భంగా సీఎం మాట్లాడారు.

### రాహుల్ హామీ మేరకు రాష్ట్రంలో కులగణన

'భారత్ జోడో యాత్రలో రాహుల్‌గాంధీ కుల గణనకు హామీ ఇచ్చారు. రాష్ట్రంలో మేము అధికారంలోకి వచ్చిన తర్వాత 2024, ఫిబ్రవరి 4వ తేదీన ఈ మేరకు సర్వేను ప్రారంభించి 2025, ఫిబ్రవరి 5న అంటే ఏడాది కాలంలోనే పూర్తి చేశాం. అందుకే ఫిబ్రవరి 4ను తెలంగాణలో సామాజిక న్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్నాం. కులగణన చేపట్టే సమయంలో అనేకమంది అగ్ర కులాల నాయకులు నా వద్దకు వచ్చి అభ్యంతరాలు, సందేహాలు వ్యక్తం చేశారు. కాలనుగుణంగా మార్పులకు అవకాశం ఇవ్వాలని నేను వారికి సూచించా. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం 60 ఏళ్ల పాటు పోరాటాలు జరిగాయి. అనేక మంది అమరులయ్యారు. కానీ 2009, డిసెంబర్ 9న ప్రకటన చేయడంతో పాటు తెలంగాణ ఇచ్చి తెలంగాణ ప్రజల కలను సోనియాగాంధీ నెరవేర్చారు. అదే తెలంగాణలో కుల గణనపై రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని మా ప్రభుత్వం నెరవేర్చింది..' అని రేవంత్‌రెడ్డి చెప్పారు.

### గాంధీ కుటుంబం ఇచ్చిన మాట నిలుపుకుంటుంది

'బీజేపీ నాయకులు చెప్పినవి ఏవీ చేయరు. గాంధీ కుటుంబం చెప్పిన ప్రతి మాటను నిలుపుకుంటుంది. కుల గణనకు సంబంధించి మా ప్రభుత్వం 56 ప్రశ్నలతో ప్రతి ఇంటికి, ప్రతి వ్యక్తి వద్దకు వెళ్లి సమాచారం సేకరించింది. సర్వే ప్రకారం తెలంగాణలో బీసీలు 56.36 శాతం ఉన్నారు. 3.9 శాతం మంది తమది ఏ కులం కాదని

(మిగతా 2వ పేజీలో)



## '3 ట్రిలియన్ల' సంకల్పంలో భాగస్వాములు కండి

సదస్సులో మంత్రి శ్రీధర్‌బాబుతో పారిశ్రామికవేత్తలు

ఇన్వెస్టోపియా గ్లోబల్ పెట్టుబడుల సదస్సులో మంత్రి శ్రీధర్‌బాబు పిలుపు

హైదరాబాద్: తెలంగాణను 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలనే రాష్ట్ర ప్రభుత్వ సంకల్పంలో పారిశ్రామికవేత్తలు భాగస్వాములు కావాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు. హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ (హెచ్‌ఐసీసీ)లో యూఏఈ, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహిస్తున్న అంతర్జాతీయ పెట్టుబడుల సదస్సు 'ఇన్వెస్టోపియా గ్లోబల్'ను గురువారం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ 'భౌగోళికంగా చిన్నదైనా, ఆశయాలు, ఆచరణలో మాత్రం తెలంగాణ ఉన్నతంగా ఆలోచిస్తుంది. తక్కువ వ్యవధిలోనే వేగంగా అభివృద్ధి సాధించి దేశంలోని ఇతర రాష్ట్రాలకు అభివృద్ధి, సంక్షేమంలో ఆదర్శంగా నిలిచింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 18 నెలల్లో తెలంగాణ కొత్తగా రూ.3.2 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులను ఆకర్షించింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణ నుంచి యూఏఈకి ఎగుమతుల్లో

(మిగతా 2వ పేజీలో)



## పార్లమెంట్‌లో రచ్చ రచ్చ

బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణపై విపక్షాల ఆగ్రహం

వెంటనే చర్చ చేపట్టాలని, ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్

యథావిధిగా కొనసాగిన నిరసనలు, నినాదాలు ఉభయ సభలు పలుమార్లు వాయిదా

## రాష్ట్రానికి రెండ్రోజులు ఎల్లో అలర్ట్



మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ

ఒకట్రెండు చోట్ల భారీ నుంచి అతిభారీ వర్షాలు కురవొచ్చని అంచనా

కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశం



## కేంద్రం వద్దకు ఆర్డినెన్స్ ముసాయిదా!

కేంద్ర హెూం శాఖ న్యాయ సలహా కోరిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచేందుకు వీలుగా పీఆర్ చట్ట సవరణకు సర్కారు యత్నం

రాష్ట్రం పంపించిన బిల్లుపై 32 అభ్యంతరాలు వ్యక్తం చేసిన కేంద్ర ప్రభుత్వం!

హైదరాబాద్: స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచేందుకు వీలుగా పంచాయతీరాజ్ చట్టం-2018ని సవరించడంలో భాగంగా ప్రభుత్వం రూపొందించిన ముసాయిదా ఆర్డినెన్స్‌ను.. న్యాయ సలహా

## బనకచర్లకు మా సమ్మతి తప్పనిసరి

పోలవరానికి మేం సమ్మతినిచ్చినట్లేనన్న విభజన చట్ట నిబంధన దీనికి వర్తించదు

కేంద్ర జలశక్తి శాఖకు తెలంగాణ లేఖ

హైదరాబాద్: పోలవరం ప్రాజెక్టుకు తాము సమ్మతి ఇచ్చినట్లేనంటూ పునర్విభజన చట్టంలోని సెక్షన్ 90 (3)లో ఉన్న నిబంధన గోదావరి-బనకచర్ల అనుసంధానం ప్రాజెక్టుకు వర్తించదని తెలంగాణ స్పష్టం చేసింది. పోలవరం విస్తరణలో భాగంగా చేపట్టిన బనకచర్ల ప్రాజెక్టుకు తమ అనుమతి తీసుకోవాల్సిందేనని తేల్చిచెప్పింది. కేంద్ర జలసంఘం (సీడబ్ల్యూసీ)లోని 95వ టెక్నికల్ అడ్వైయిజరీ కమిటీ (టీఏసీ) పోలవరం ప్రాజెక్టును ఆమోదిస్తూ గోదావరి ట్రిబ్యునల్ తీర్పుకు అనుగుణంగా జారీ చేసిన ప్రాజెక్టు ఆపరేషన్ షెడ్యూల్స్‌లో బనకచర్లతో తీవ్ర మార్పులు చోటుచేసుకుంటాయని ఆందోళన వ్యక్తం చేసింది. రోజుకు 2 టీఎంసీల చొప్పున 200 టీఎంసీల గోదావరి వరద జలాలను తరలించడానికి చేపట్టిన ప్రాజెక్టులో రోజుకు 3 టీఎంసీల జలాల తరలింపునకు వీలుగా ఏపీ సర్కారు సదుపాయాలను సృష్టిస్తోందని పేర్కొంది. ఈ నేపథ్యంలో పునర్విభజన చట్టం, గోదావరి ట్రిబ్యునల్ తీర్పు, పోలవరం ప్రాజెక్టు అథారిటీ నిబంధనలతోపాటు ఆ ప్రాజెక్టుకు జారీ చేసిన పర్యావరణ అనుమతులకు విరుద్ధంగా ఏపీ ప్రతిపాదించిన బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతుల ప్రక్రియను చేపట్టరాదంటూ కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శికి రాష్ట్ర నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా తాజాగా లేఖ రాశారు. 'అన్ని మిగులు జలాలు ఉమ్మడి ఏపీకి చెందుతాయని గోదావరి ట్రిబ్యునల్ తీర్పులో ఉన్న నేపథ్యంలో ఆ జలాల ఆధారంగా ప్రతిపాదించిన బనకచర్లకు ఉమ్మడి ఏపీ నుంచి వేరుపడిన తెలంగాణ సమ్మతి తప్పనిసరి. ఈ ప్రాజెక్టు తెలంగాణ హక్కులకు తీవ్ర విఘాతం



కలిగించనుంది. బేసిన్‌లో చివరి రాష్ట్రం కావడంతో బనకచర్ల ప్రాజెక్టును చేపట్టే హక్కు ఉందని ఏపీ పేర్కొనడం పూర్తిగా గోదావరి ట్రిబ్యునల్ తీర్పును వక్రీకరించడమే. వరద జలాల పంపిణీ గురించి ట్రిబ్యునల్ తీర్పులో ఎలాంటి ప్రస్తావన లేదు'అని లేఖలో ఆయన పేర్కొన్నారు.

### వరద జలాల పంపిణీకి ప్రాతిపదిక లేదు..

'బనకచర్ల ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను కృష్ణా బేసిన్‌కు తరలించి అక్కడి నుంచి పెన్నా బేసిన్‌లోని రాయలసీమ, ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు తరలించాలని ఏపీ ప్రతిపాదించింది. ఈ ప్రాజెక్టు కింద ప్రతిపాదించిన 9.14 లక్షల హెక్టార్ల ఆయకట్టు స్థిరీకరణ, 3 లక్షల హెక్టార్ల కొత్త ఆయకట్టు గోదావరి బేసిన్ పరిధిలోకి రాదు. పూర్తిగా కృష్ణా, పెన్నా బేసిన్ల పరిధిలోకి ఆయకట్టు రానుండటం వల్ల ఈ అంశంపై పునఃపరిశీలన జరపాలి. రాష్ట్రాల మధ్య వరద జలాల పంపిణీపై గోదావరి ట్రిబ్యునల్ తీర్పులో ఎలాంటి నిబంధన లేదు.



## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

కేటీఆర్‌కు ఎర్రవల్లిలో కేసీఆర్ దంపతుల ఆశీస్సులు

హైదరాబాద్ : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు గురువారం తెలంగాణ భవన్‌లో ఘనంగా జరిగాయి. ఆయనకు శుభాకాంక్షలు తెలిపేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు తెలంగాణ భవన్‌కు పోటెత్తారు. సమావేశ మందిరంలో జరిగిన వేడుకల్లో కేటీఆర్ భారీ కేక్‌ను కట్ చేశారు. మాజీ మంత్రులు వేముల ప్రశాంత్‌రెడ్డి, గంగుల కమలాకర్, లక్ష్మారెడ్డి, మహమూద్

# కొండాపూర్ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన వైద్య ఆరోగ్యశాఖ డైరెక్టర్



## సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు చర్యలు



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, వార్త మిర్రర్ : వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులను అరికట్టేందుకు సిబ్బందిని సమాయత్తం చేయడానికి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ డైరెక్టర్ రవీంద్ర నాయక్, కొండాపూర్ లోనిజిల్లా ప్రభుత్వ ఆస్పత్రి సందర్శించారు. వర్షాకాలంలో దోమలు, ఈగలు ప్రబలి అంటు వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉందని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి రవీంద్ర నాయక్ సూచించారు. దోమల ద్వారా మలేరియా, డెంగ్యూ, పైలేరియా వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా దోమల వ్యాప్తిని అరికట్టవచ్చు ఆయన తెలిపారు. నీటి కలుషితం డయేరియా, కలరా, టైఫాయిడ్ వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. వర్షా కాలం కాలంలో ప్రభలే వ్యాధులను అరికట్టేందుకు సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. వ్యాధి బారిన పడిన వారికి మెరుగైన వైద్య సేవలను అందించాలని సూచించారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులను కలుసుకొని వైద్య సేవల గురించి రవీంద్ర నాయక్ అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలంలో ప్రబలే వ్యాధుల పై అవగాహన కల్పించేందుకు పట్టణాలలో, గ్రామాలలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. స్వయం సహాయక సంఘాల సమావేశాలలో, అంగన్వాడీ కేంద్రాల వద్ద ప్రజలకు పరిసరాల పరిశుభ్రత పై తమ సిబ్బంది అవగాహన కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఎక్కడైనా సీజనల్ వ్యాధులు ప్రబలితే వైద్య ఆరోగ్య సిబ్బందిని సంప్రదించాలని ఆయన కోరారు. సీజనల్ వ్యాధులు ప్రబలిని చోట జిల్లా వైద్య సిబ్బంది స్థానికంగా ఉండి వైద్య సేవలు అందించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి డి ఎం హెచ్ ఓ వెంకటేశ్వరరావు, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్, ఇతర వైద్య సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




## హరిహర వీరమల్లు చిత్రం విజయోత్సవ సంబరాలు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జులై 24 : చౌటుప్పల్ మండల కేంద్రంలో శ్రీనివాస థియేటర్ ఆవరణలో విజయోత్సవ సంబరాలో పాల్గొన్న పర్ని శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదిగా కేక చేయడం జరిగింది.ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారు నటించిన తొలి పిరియాడికల్ డ్రామా హరిహర వీరమల్లు సినిమా విడుదల అయింది. ఈ సినిమా విజయవంతంగా ప్రదర్శించబడుతుంది. 16వ శతాబ్ద సమయంలో భారతదేశంలో మొగల్ సామ్రాజ్యం లోని అరాచకాలకు వ్యతిరేకంగా పోరాడిన వీరమల్లు పాత్రను పవన్ పోషించారు. అతి క్రూరుడైన ఔరంగజేబ్ ఢిల్లీ పీఠాన కుర్చుని భారతదేశం సంపదని కొల్లగొడుతూ హిందువులని అతి క్రూరంగా హింసించేవాడు. అటువంటి మొగల్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాడుతూ, సనాతన ధర్మం పరిరక్షణ తన బాధ్యతగా తీసుకొని పోరాడిన ఓ యోధుడి గాథ పాత్రలో పవన్ కళ్యాణ్ గారు అద్భుతంగా చేశారు. ఈ విజయోత్సవ కార్యక్రమంలో మర్ల శ్రీశైలం, రెహాన్,మహేష్, రాజు, సంజయ్ , అనీల్, వంశీ,జనసైనికులు అభిమానులు పాల్గొన్నారు..



## నేరేడు గోమ్ములో ఘనంగా మాజీమంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు

నేరేడు గోమ్ము జూలై 24 వార్త మిర్రర్ : నేరేడు గోమ్ము మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదినం సందర్భంగా నేరేడు గొమ్ము బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి డాక్టర్ కేదార్ రవీందర్ నాయక్ సమక్షంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలనలో విఫలమైన రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజలు విశ్వాసం కోల్పోయారని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ ముక్కుమాల బాలయ్య మాజీ సర్పంచ్ పల్స వెంకటయ్య మాజీ వైస్ ఎంపీపీ అరేకంటి రాములు నర్సింహా కోట్ల వెంకయ్య కుంటి గొర్ల నాగరాజు సీనియర్ నాయకులు కేతావత్ మాకట్ లాల్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఆందోల్ మైసమ్మ దేవస్థానం ప్రాంగణంలో మొక్కలు నాటుట



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జులై 24 : చౌటుప్పల్ మండలం గ్రామం మల్కాపురం శ్రీ ఆందోల్ మైసమ్మ దేవస్థానం ప్రాంగణంలో హరితహారం లో వివిధ రకాల మొక్కలు ను 100 మొక్కలు నాటడం జరిగింది.ఈ కార్యక్రమం లో కార్యనిర్వహణాధికారి ఎస్ మోహన్ బాబు, చైర్మన్ చిలుకూరి మల్లారెడ్డి చేతుల మీదుగా మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమం లో ధర్మకర్తలు బుర్ర స్వామి, అత్తాపురం అంజిరెడ్డి ,చిట్టంపల్లి జంగయ్య ,కంచర్ల ప్రవీణ్ రెడ్డి, సోమ రాఘవేందర్ రెడ్డి, ఎలవర్తి రవీందర్, గుండ్ల అశోక్ ,ఎల్లంకి రమేష్ చారి, శ్రీమతి సంగం యాదమ్మ మల్లేష్ ,ఫకీరు గణేష్ రెడ్డి ,చేపూరి మహేష్ ,ఈడుదుల లింగస్వామి ,పబ్బు కిరణ్ గౌడ్ ,శివప్రసాద్ శర్మ అర్చకులు మరియు సిబ్బంది గ్రామ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు

# మాజీ మంత్రి, కెటీఆర్ జన్మదిన వేడుకలు



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జూలై 24 : చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు 49వ జన్మదిన వేడుకలను మండల పార్టీ, మున్సిపాలిటీ,ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు గురువారం ఘనంగా నిర్వహించారు.సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, మండల అధ్యక్షుడు గిర్కటి నిరంజన్ గౌడ్, మున్సిపాలిటీ కన్వీనర్ బొమ్మిరెడ్డి వెంకటరెడ్డి కేకు కట్ చేసి వేడుకలో పార్టీ శ్రేణులందరికీ తినిపించి కేటీఆర్ కు మునుగోడు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ తరపున హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ నూతన తెలంగాణ రాష్ట్రాన్ని ఐటీ రంగంలో కేరాఫ్ అడ్రస్ గా మార్చిన ఘనత కేటీఆర్ దేనని వారి చేసిన సేవలను కొనియాడారు. కేటీఆర్ నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఆనందంగా ఉండి,రాబోయే కాలంలో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే కార్యక్రమములో కీలక భూమిక పోషించాలని వారి యువ నాయకత్వం భవిష్యత్తులో రాష్ట్రానికి ఎంతో అవసరమని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పెద్దింటి బుచ్చిరెడ్డి, పిఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు ఢిల్లీ మాధవరెడ్డి, మండల కమిటీ ఉపాధ్యక్షుడు చిన్నం బాలరాజు, మున్సిపాలిటీ యూత్ అధ్యక్షుడు తూర్పునూరు నరసింహ గౌడ్,మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి గంట నరేందర్,కొత్త పర్వతాలు యాదవ్, ముప్పిడి శ్రీనివాస్ గౌడ్, కానుగు బాలరాజ్, నీల శేఖర్, తూర్పునూరు వెంకటేష్ గౌడ్, ఉష్కాగుల శ్రీశైలం గౌడ్, బాతరాజు యాదయ్య, ఆల్మాస్ పేట కిష్టయ్య, ఆరుట్ల లింగస్వామి,ఎండి అత్తర్ పాషా, తదితరులు పాల్గొన్నారు...

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : తెలంగాణలో భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు, స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ రైతులు, విద్యార్థినీ విద్యార్థులు ఎలాంటి ప్రమాదాలకు అవకాశం ఇవ్వద్దు ముఖ్యంగా రైతులు వ్యవసాయ భావి వద్ద జాగ్రత్తగా ఉండాలని, చిన్నారులు, పాఠశాల స్థాయి విద్యార్థిని, విద్యార్థులు తడిగా ఉన్న కరెంటు స్తంభాల వద్దకు, పాత గోడల వద్దకు వెళ్లకూడదని తద్వారా ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంటుందని ప్రతి ఒక్కరూ ఈ వర్షాకాలంలో చాలా జాగ్రత్తగా అప్రమత్తంగా ఉండాలని తెలిపారు స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్





## మానవత్వం చాటుకున్న ఆర్ఎస్కె ఫౌండేషన్ అధినేత డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త ప్రతినిధి : యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం గోకారం గ్రామానికి చెందిన అధారావు భాగ్య-మల్లేశం కూతురు మానస ప్రమాదవశాత్తు రాత్రి రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది నిరుపేద కుటుంబం కావడంతో అంబులెన్స్ కూడా ఏర్పాటు చేసుకోవాలని స్థితిలో ఉన్నందున ఆర్ఎస్ కె ఫౌండేషన్ చైర్మన్, సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ కు విషయం తెలుపగా తక్షణమే స్పందించి భువనగిరి ఏరియా ఆసుపత్రి నుంచి తన సొంత గ్రామం గోకారం వరకు అంబులెన్స్ ను ఏర్పాటు చేశారు, ఈ విషయానికి స్పందించిన పలువురు నాయకులు ప్రజలు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ నీ అభినందించారు



## పౌరసరఫరాల గోదామును పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్ నారాయణ్ అమిత్

మిర్యాలగూడ జూలై 24:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ పట్టణంలో పౌరసరఫరాల స్టాక్ పాయింట్ గోదాంను జిల్లా అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ గురువారం పరిశీలించారు. సాంఘీక సంక్షేమ, ఎస్సి, ఎస్టీ, బిసి వసతి గృహాలకు, చౌక ధరల దుకాణాలకు నాణ్యమైన బియ్యం సరఫరా చేయాలని గోదాములో పని చేసే సిబ్బందినీ ఆదేశించారు. గోదాములో బియ్యం నిల్వలను ఆయన పరిశీలించారు. బూజు పట్టిన, పురుగులు పడ్డ బియ్యం ఉంటే సరఫరా చేయకుండా పక్కకు పెట్టాలని ఆయన ఆదేశించారు. ఆయన వెంట తహసీల్దార్ ఎస్.సురేష్ కుమార్ ఉన్నారు.



## డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా కే టి రామారావు పుట్టినరోజు వేడుకలు

### తెలంగాణను ఐటీ రంగంలో అగ్రగామిగా నిలిపిన నాయకుడు కేటీఆర్ుడాక్టర్ ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : భువనగిరి మండల పరిధిలోని తాజ్ పూర్ గ్రామంలో సామాజిక వేత్త, బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ,మాజీ ఐటీ మంత్రి , సిరిసిల్ల శాసన సభ్యులు కల్వకుంట్ల తారక రామారావు పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు,ఈ సందర్భంగా ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ ఉద్యమ నాయకుడు, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యాలను అనుగుణంగా నడుచుకుంటూ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా జనహితమే తన హితముగా ముందుకెళ్తున్న మా నాయకుడు కే టి రామారావుకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు . వారు ఆయూ ఆరోగ్యాలతో సంతోషంగా ఉండాలని వారికి యాదాద్రి లక్ష్మీ నరసింహస్వామి ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



## కోరుట్లలో "హరిహర వీరమల్లు" సినిమాను చూసిన జనసేన సైనికులు.

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, జూలై 24 : విడుదలైన పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, హరిహర వీరమల్లు సినిమా వోడ్నాల రామారావు మరియు కోరుట్ల నియోజకవర్గ ఉమ్మడి కరీంనగర్ జిల్లా సీనియర్ నాయకులు మరియు జన సైనికులు కలసి సినిమా చూడడం జరిగింది ఈ సినిమా చూసిన తర్వాత రామారావు మాట్లాడుతూ ఇలా అన్నారు సినిమా చాలా అత్యంత అద్భుతంగా మన చరిత్ర గురించి తీయడం జరిగింది ఆ చరిత్ర మన తరానికి వచ్చే తరాలకు చాలా ఉపయోగపడుతుంది కావున ప్రతి కుటుంబం పిల్లలతో కలిసి ఈ సినిమా చూస్తే మన చరిత్ర తెలుసుకోవడానికి ఎంతో ఉపయోగపడుతుంది కాబట్టి ఈ సినిమా అందరూ చూడాలని కోరుకుంటున్నాం ఈ సినిమా గురించి కొన్ని ముఖ్య విషయాలు 1.పవన తనయుడై ప్రజల విధేయుడైమన తలరాతలు మార్చే తేజోమయుడై2.స్వరాజ్య పాలనతో రామ రాజ్య స్థాపకుడై ,సనాతన ధర్మ పరిరక్షకుడై.3.కలియుగపు పరశురాముడి వలెహరి హర వీరమల్లుగా వస్తున్న అభిమానుల ఆపద్భాందవుడు4.తెలుగు చిత్రసీమనే చిరస్థాయిలో నిలిపిన మన సేనాని,,, జనసేనాని.5.ఈ చిత్రం తెలుగు సినీ చరిత్రలో రికార్డులు తిరుగరాయలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్న పవర్ కళ్యాణ్ జన సైనికులు.

## ఇమ్మ్యునైజేషన్ షెడ్యూల్ పూర్తి చేయడం:

## 4%-%6 సంవత్సరాలలో బూస్టర్ యొక్కప్రాముఖ్యత....

**- డా. సిహెచ్.ఎస్.ఆర్. వర ప్రసాద్, పిల్లల వైద్యులు , ఎస్ వి చైల్డ్ కేర్ క్లినిక్**



సికింద్రాబాద్, వార్త మిర్రర్ 24 జూలై భారతదేశంలో బాల్యదశలో అందించే టీకాల పరంగా పురోగమిస్తున్నప్పటికీ, పిల్లల టీకా షెడ్యూల్‌లో కీలకమైన పాఠశాల ప్రవేశ వయస్సులో అందించాల్సిన డిఫ్తీరియా, ధనుర్వాతం, కోరింత దగ్గు మరియు పోలియో యొక్క బూస్టర్ మోతాదును విస్మరించవద్దని నిపుణులు తల్లిదండ్రులను మరియు ఆరోగ్య సంరక్షణ ప్రదాతలను కోరుతున్నారు.బాల్యంలో అందించే టీకాలు వారికి ప్రాథమిక రక్షణను అందిస్తున్నప్పటికీ, కాలక్రమేణా డిఫ్తీరియా, ధనుర్వాతం, కోరింత దగ్గు మరియు పోలియోకు రోగనిరోధక శక్తి తగ్గుతుందని శాస్త్రీయ ఆధారాలు చూపిస్తున్నాయి. పిల్లలు సకాలంలో బూస్టర్ షాట్లు పొందకపోతే, వారు ఆరోగ్య పరంగా ప్రమాదంలో పడవచ్చు. ఇండియన్ నేషనల్ ఇమ్మ్యునైజేషన్ ప్రోగ్రామ్ (ఎన్ఐపి) 6, 10, మరియు 14 వారాల వయస్సులో డిటిపి టీకాను, తరువాత 16%-%24 నెలల వయస్సులో బూస్టర్‌ను, మరియు 6 మరియు 14 వారాల వయస్సులో 2 ఫ్రాక్షనల్ డోస్ పోలియోను సిఫార్సు చేస్తుంది."పాఠశాలకు వెళ్లడం ప్రారంభించడం అనేది పిల్లల జీవితంలో పెద్ద మార్పును సూచిస్తుంది. వారి రోగనిరోధక వ్యవస్థలు ఈ మార్పును నిర్వహించడానికి సిద్ధంగా ఉండాలి, అందుకే ఈ దశలో బూస్టర్‌లు అవసరం" అని హైదరాబాద్‌లోని ఎస్ వి చైల్డ్ కేర్ క్లినిక్‌లోని శిశువైద్యుడు డాక్టర్ సిహెచ్.ఎస్.ఆర్. వర ప్రసాద్ చెప్పారు."ఇండియన్ అకాడమీ ఆఫ్ పీడియాట్రిక్స్ ఇటీవల కాలంలో పిల్లలు 4 మరియు 6 సంవత్సరాల మధ్య వయస్సులో డిపిటి, పోలియో యొక్క బూస్టర్ మోతాదులను పొందాలని సిఫార్సు చేస్తుంది. ఇన్ఫెక్షన్లు త్వరగా వ్యాప్తి చెందే కొత్త వాతావరణాలలో ఈ షెడ్యూల్ వారిని రక్షించడంలో సహాయపడుతుంది".టీకాల ప్రాముఖ్యత గురించి ఎక్కువ మంది తెలుసుకుంటున్నందున, అనేక పాఠశాలలు నవీకరించబడిన ఆరోగ్య, టీకా రికార్డులను అడగడం ద్వారా సహాయం చేస్తున్నాయి. టీకాలు వేయడం అనేది కేవలం ఒకసారి చేసే పని కాదు, ఆరోగ్యంగా ఉండటానికి మనం దానిని అనుసరించాల్సిన అవసరం ఉంది. పాఠశాలకు వెళ్లడం ప్రారంభించే ముందు మీ బిడ్డ పూర్తిగా రక్షించబడ్డారని నిర్ధారించుకోండి. వారిని సురక్షితంగా ఉంచడానికి, అందరికీ ఆరోగ్యకరమైన భవిష్యత్తును నిర్మించడానికి ఇది ఉత్తమ మార్గాలలో ఒకటి.



## స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**::: బిజెపి నేత తల్లోజు ఆచారి**

కల్వకుర్తి జూలై 24 వార్త మిర్రర్ ప్రతినిధి:-కల్వకుర్తి మండల భారతీయ జనతా పార్టీ సంస్థ గత ఎన్నికల కార్యాశాల సమావేశం గురువారం కల్వకుర్తిలోని పద్మశాలి ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరిగింది. బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మట్ట నరేష్ గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి హాజరై మాట్లాడుతూ ఎప్పుడు ఎన్నికలు జరిగినా కార్యకర్తలు నాయకులు పోటీ చేయడానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని ప్రభుత్వంపై తిరగబడడానికి ప్రజల సిద్ధంగా ఉన్నరాన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని బిజెపి అభ్యర్థులను గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చి ఎన్నికలలో గెలుస్తామని అన్నారు. ఈ సమావేశానికి బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ గౌడ్, బండెల రామచంద్రారెడ్డి,జిల్లా కార్యదర్శి నర్సిరెడ్డి, జిల్లా కాన్సిల్ సభ్యులు కిష్టారెడ్డిసింగిల్ విండో వైస్ చైర్మన్ శ్యాంసుందర్, నాయకులు సురేందర్ గౌడ్, కృష్ణారెడ్డి, శ్రీశైలం, శ్రీనివాసులు పార్టీ నాయకులు కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన ఎంపీడీవో

కల్వకుర్తి జూలై 24 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి మండలం లోని ముకురాల గ్రామపంచాయతీలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను పంచాయితీ కార్యదర్శి దీప తో ప్రతి ఇంటి నిర్మాణపు పనులను ఎంపీడీవో వెంకట్ రాములు పరిశీలించారు. పనులు వేగవంతంగా చేయాలని కోరారు. అదేవిధంగా మండలంలో 426 ఇండ్లు మంజూరు.కాగా అందులో 300 ఇండ్లు ప్రోగ్రెస్ లో ఉన్నాయని,మిగతా ఇండ్లు ఈ నెల 31 నాటికి ప్రారంభించక పోతే ఇండ్లను రద్దుచేసి ఇతర అర్హులకు ఇవ్వవలసి ఉంటుందనీ అన్నారు.కావున ఇండ్లు మంజూరి అయిన లబ్ధిదారులు త్వరితగతిన ఇండ్ల బేస్మెంట్ నిర్మాణాన్ని పూర్తి చేసుకోవాలన్నారు.

## నవ చైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో నాగోల్ లో ఘనంగా కంఠమహేశ్వర స్వామి బోనాలు

**కుటుంబ సమేతంగా హాజరైన**

**తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ్ గౌడ్**



నాగోల్ వార్త మిర్రర్ ప్రతినిధి : నాగోల్ లో కంఠమహేశ్వర స్వామి (కాటమయ్య) బోనాలు గౌడ కులస్తులచే నవ చైతన్య యువజన సంఘం, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, పెద్ద ఎత్తున మహిళలు ఇంటి నుంచి బోనాలు తీసుకొచ్చి బోనాలు సమర్పించారు, ఈ కార్యక్రమానికి తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు(నాగోల్ గ్రామ కమిటీ అధ్యక్షులు) బద్దం ధనుంజయ్ గౌడ్, యువ వ్యాపారవేత్త బద్దం నిఖిల్ గౌడ్ కుటుంబ సమేతంగా హాజరయ్యారు, తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా పోతరాజుల నృత్యాలు, డప్పు చప్పులు, యువత ఆటపాటలతో నాగోల్ గ్రామం



పురవీధుల గుండా గౌడ కులస్తుల మహిళలు నెత్తిన బోనం పెట్టుకొని ఆలయానికి తరలివచ్చారు దీంతో ఆలయం కిటకిటలాడింది ప్రధాన చౌరస్తా నుంచి భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో నవ చైతన్య యువజన సంఘం కమిటీ నాయకులు, రామాలయ కమిటీ నాయకులు, పోచమ్మ ఆలయ కమిటీ నాయకులు, మహంకాళి పోచమ్మ మరియు మైసమ్మ దేవస్థానం కమిటీ నాగోల్ గ్రామ కమిటీ సభ్యులు సభ్యులు, నాగోల్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## ఆర్టీసీ ఉద్యోగుల శ్రమ కృషి వల్లే మహాలక్ష్మీ స్కీమ్ ద్వారా ఆర్టీసీ లాభాల బాట

**గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం- కాంగ్రెస్ తో ఆర్టీసీకి అదృష్టం.. కె ఎల్ ఆర్**

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి .... జూలై 24 ... ఆర్టీసీని మునిగిపోయే నావ అంటూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసినా ప్రజాప్రభుత్వం లాభాల పట్టించిందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.మహాలక్ష్మీ పథకం ద్వారా సీఎం రేవంత్ రెడ్డి 2023 డిసెంబర్ 9న ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణాన్ని ఆడపడుచులకు కల్పించారని కేఎల్ఆర్ గుర్తు చేశారు.ఇప్పటికి 200 కోట్ల మహిళా ప్రయాణికులకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రూ.6,680కోట్లు ప్రజా రవాణా వ్యవస్థకు చెల్లిందన్నారు మహేశ్వరం నియోజకవర్గంలో మహిళా రైతులు, ఆడపడుచులు విరివిగా ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణాన్ని వినియోగించుకున్నామని హర్షం వ్యక్తం చేశారు. ఒక్కొక్కరికి వేల రూపాయలు ఆదా అయినట్లు తెలిపారు.ఆర్టీసీ ఆక్యుపెన్సీ రేషియో 62 నుంచి 97 శాతానికి ప్రతీ ఏరియాలో పెరగటం సంతోషమన్నారు కిచ్చెనహైదరాబాద్ ను కాలుష్యరహిత నగరంగా మార్చేందుకు రవాణాశాఖ 2,800 ఎలక్ట్రిక్ బస్సులు కొనేందుకు కసరత్తు చేస్తున్నట్లు కేఎల్ఆర్ తెలిపారు.రోడ్లు మరమ్మతులు రూ.20వేల కోట్లతో చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసిందన్నారు. ఆర్టీసీ ఉద్యోగుల శ్రమ, కృషి వల్లే మహాలక్ష్మీ స్కీమ్ ద్వారా ఆర్టీసీ లాభాల బాట



పట్టిందని ఈ సందర్భంగా రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కి సహా ఉద్యోగులకు కేఎల్ఆర్ శుభాకాంక్షలు చెప్పారు.

## సుతారి భవన నిర్మాణ కార్మిక సంఘం 70 వసంతాల వేడుకలు

**సంఘ భవనంలో బి ఎం ఎస్ జెండా ఆవిష్కరణ**

**కార్మికులు ఐక్యంగా ఉండాలి: సంఘం అధ్యక్షులు ములాసపు రాజన్న**

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జులై 24 : సుతారి భవన నిర్మాణ కార్మికులంతా ఐక్యంగా ఉండాలని ఆ సంఘం జగిత్యాల జిల్లా అధ్యక్షులు మూలసపు రాజన్న పిలుపునిచ్చారు.70 వసంతాలు పూర్తిచేసుకుని 71 వ సంవత్సరంలో అడుగిడిన సందర్భాన్ని పురస్కరించుకొని సుతారి భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. గురువారం జగిత్యాల పట్టణంలోని బైపాస్ రోడ్డు విద్యానగర్ సంఘ కార్యాలయంలో ఉదయం సంఘం అధ్యక్షులు ములాసపు రాజన్న బిఎమ్ఎస్ జెండా ను ఎగరేసి కార్మిక సంఘ సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత్ మజ్దూర్ సంఘం 1955 లో ఏర్పాటై నేటితో 70 వసంతాలు పూర్తి చేసుకుని 71వ సంవత్సరంలోకి అడుగు పెట్టిందాన్నారు. కార్మికుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన లేబర్ కార్డు సంఘ సభ్యులందరికీ అందించామని ఇంకా లేబర్ కార్డు తీసుకోని కార్మికులు ఎవరైనా ఉంటే వెనువెంటనే తీసుకోవాలన్నారు. ఈ పథకం కింద కూతురి పెళ్లికి రూ.30వేలు, ప్రసవానికి రూ.30వేలు ఆర్థిక సాయం అందుతుందని, ఈ పథకం ఒక కుటుంబం లోని ఇద్దరమ్మాయిలకు వర్తిస్తుందన్నారు.సంఘ సభ్యుడు ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.6 లక్షలు, సాధారణ మరణానికి రూ.1లక్ష 30వేలు, ఆక్సిడెంట్ లో అంగవైకల్యం చెందితే



రూ. 2 లక్షల రూపాయల ఆర్థిక సాయం అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు భారతపు శ్రీనివాస్, బండారి మల్లయ్య, గోలి గంగారాం, భారతపు రమేష్, దయ్యాల రాజేశం, గంగం లచ్చన్న, జిల్లాల రవీందర్, జిల్లాల పెద్దన్న, బొక్కల నర్సయ్య, చిట్ల శ్రీనివాస్, జిల్లాల ప్రభాకర్, బక్కశెట్టి రాజిరెడ్డి,వొడ్నాల రాజన్న , లచ్చం, బేతి రాజన్న, భారతపు రాజన్న, భారతపు గంగాధర్, బూసి రాకేష్, దయాల రాజం, తదితరులు పాల్గొన్నారు..

## ఆర్ ఎస్ కె ఫౌండేషన్ అధినేత డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ కు తిరుమల మహా ప్రసాదాన్ని అందించినుబిట్కూరి బిక్షపతి



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామానికి చెందిన బిట్లు బిక్షపతి కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనం చేసుకుని స్వామివారి మహా ప్రసాదాన్ని బిఆర్ఎస్ జిల్లా నాయకులు, సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ కు అందజేశారు ఈ సందర్భంగా బిట్కూరి బిక్షపతి మాట్లాడుతూ ఆర్ ఎస్ కె ఫౌండేషన్ తో నిరుపేదలకు, పేద విద్యార్థిని విద్యార్థులకు,మీరు చేస్తున్న సేవలను ఇలాగే కొనసాగాలని, మీరు తలపెట్టే ప్రతి పనుల్లో విజయం సాధించాలని ఆ స్వామి వారిని వేడుకున్నానని తెలిపారు బిట్కూరి బిక్షపతి



## అర్కల కామేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి .... జూలై 24 ... తెలంగాణ రాష్ట్ర రథసారధి, ప్రజల ప్రియ నేత కల్వకుంట్ల తారక రామారావు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని, మహేశ్వరం నియోజకవర్గం పరిధిలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ మీర్పేట్ మున్సిపల్ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కేటీఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మీర్పేట్ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు నోటుబుక్కులు, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు డిక్షనరీ, పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కామేష్ రెడ్డి కేటీఆర్ ని శతాయుష్మాన్ భవ అని ఆశీర్వదిస్తూ ఆయనే భావితరాలకు దిక్సూచి. రాష్ట్ర అభివృద్ధికి ఆయన పోషించిన పాత్ర మరవలేనిది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ ఉపాధ్యక్షుడు లక్ష్మీ నరసింహ రెడ్డి జనరల్ సెక్రటరీ శీను నాయక్ మహిళా అధ్యక్షురాలు సునీత, విజయలక్ష్మి సీనియర్ నాయకులు సిద్దాల బీరప్ప, దీప్‌లాల్ చౌహన్, సుదర్శన్ రెడ్డి, నరసింహారెడ్డి, చారి, దయానంద్ ముదిరాజ్, శేఖర్ గౌడ్ ప్రభాకర్ రెడ్డి, లక్ష్మణ్ ముదిరాజ్, గోపి యాదవ్, పంతంగి మాధవి, శేఖర్ రెడ్డి, బిందు, మోహన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## బుగ్గారం జి.పి.లో రికార్డుల తనిఖీ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జులై 24 జగిత్యాల జిల్లా బుగ్గారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో గురువారం రికార్డుల తనిఖీ జరిగింది. ఈ తనిఖీల్లో మరింత దుర్వినియోగంతో పాటు అనేక అక్రమాలు బయట పడ్డాయని పిర్యాదు దారుడైన విడిసి వ్యవస్థాపక అధ్యక్షులు చుక్క గంగారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు రికార్డుల పరిశీలకులు బుగ్గారం గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట విలేఖరులతో మాట్లాడారు. ఈ తనిఖీల్లో బయట పడ్డ దుర్వినియోగాన్ని, అక్రమాలను, అధికారుల, పాలకుల తప్పిదాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఇకనైనా అధికారులు సక్రమంగా స్పందించి చర్యలు చేపట్టక పోతే న్యాయస్థానాల దృష్టికి కూడా తీసుకెళ్ళి తగు న్యాయ పోరాటం చేస్తామన్నారు. ప్రజలు, యువకులు, విద్యావంతులు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని అన్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయాలతో పాటు ఏ ప్రభుత్వ కార్యాలయంలోనైనా అవినీతి, అక్రమాలు జరిగినా సమాచారం ఇవ్వాలని వారు కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచి తగు న్యాయం కోసం చట్ట బద్దంగా పోరాటం చేస్తామన్నారు. ఈ రికార్డుల తనిఖీలో నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (స్వచ్ఛంద సంస్థ) జగిత్యాల జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అప్పం చిన్నా రెడ్డి, జిల్లా కార్యదర్శి పల్లికొండ అనిల్, రిటైర్డ్ టీచర్ చెట్ పల్లి రాజమల్లయ్య, విడిసి కోర్ కమిటీ వైస్ చైర్మన్ పెద్దనవేని రాగన్న తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక ఎన్నికల్లో కాషాయం జెండా ఎగురవేయాలి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జులై 24

జిల్లా పార్టీ ఆదేశాల మెరకు బీజేపీ రాయికల్ మండల శాఖ అధ్యక్షులు ఆకుల మహేష్ ఆధ్వర్యంలో గురు వారం రోజు మార్కండేయ ఫంక్షన్ హాల్ లో స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం నికి ముఖ్య అతిధిగా జిల్లా అధ్యక్షులు డా. రాచకొండ యాదగిరి బాబు, జిల్లా కన్వీనర్ వడ్డెపెల్లి శ్రీను, పార్లమెంట్ కో కన్వీనర్ సాధశివం, మండల ప్రభారీ రాగిల్లా సత్యనారాయణ పాల్గొని దిశ నిర్దేశం చేశారు. రాబోవు ఎన్నికల్లో విజయ బావుట ఎగురావేస్తామని ధీమా వ్యక్తం చేసారు. ఇట్టి కార్యక్రమం లో ప్రధాన కార్యదర్శి సాయిరాజ్ గౌడ్, పట్టణ అధ్యక్షులు కుర్మా మల్లారెడ్డి, పాక్స్ చైర్మన్ ముత్యం రెడ్డి, మహిళ మోర్చా జిల్లా అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, బూత్ అధ్యక్షులు మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రేపు జరగబోయే క్యాబినెట్ మీటింగ్‌లో ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

**తెలంగాణ స్టేట్ ఆర్టీసీ బహుజన వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుద్దాల సురేష్**

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జూలై 24... కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి వెంటనే పరిష్కరించాలని తెలంగాణ స్టేట్ ఆర్టీసీ బహుజన వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుద్దాల సురేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం ఇచ్చిన ప్రతి ఆదేశాన్ని ఆర్టీసీ కార్మికులు సుచా తప్పకుండా అమలు చేస్తూ వస్తున్నారని పేర్కొన్నారు. సీఎం కార్మికుల కోసం పోరాటం చేసిన వారుగా మీకు గుర్తింపు ఉన్నది కాబట్టి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టినటువంటి సమస్యల్ని పరిష్కరించాలని 40000 కార్మికుల కుటుంబాలు దాదాపుగా 18 నెలల నుంచి వేచి చూస్తున్నారని చెప్పారు. మీరు ప్రజా పాలన ప్రభుత్వం అని చెబుతూ ప్రజలకు మంచి పాలన అందిస్తున్న సందర్భంలో ప్రజల్లో మమ్మలను కూడా ఒకరిగా భావించి మాకు ఇచ్చినటువంటి మాట నిలబెట్టుకోవాలని కార్మికులు భావిస్తున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ తెచ్చినటువంటి మహాలక్ష్మి స్కీం ని బుజస్కంగాలపై వేసుకొని మీకు ఎక్కడ ఎటువంటి చెడు పేరు రాకుండా ఇంప్లిమెంట్ చేస్తున్న కార్మికులని కాపాడవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. వారికి రావాల్సిన బకాయిలని చెల్లించాలని యూనియన్లను అనుమతించాలి ఆర్టీసీలో ఎలక్ట్రానిక్ బస్సులని తీస్తున్నందుకు సంతోషంగా ఉంది కానీ ఆ బస్సులను ప్రభుత్వం ద్వారా ఆర్టీసీకి ఇప్పివ్వాలని కోరుకుంటున్నామన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా రిక్రూట్మెంట్ ఆర్టీసీ ద్వారానే చేయించాలని తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులు యువతి యువకులు ఉన్నారు కాబట్టి వారికి అవకాశం కల్పించాలని ఆర్టీసీలో దాదాపుగా 16,000 మంది రిటైర్మెంట్ అయినప్పటికీ వారి ప్లేస్ లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినాక రిక్రూట్మెంట్ చేయలేదన్నారు. ఆర్టీసీలో కన్సాల్టెడ్ పే కింద తీసుకున్నటువంటి స్టాప్ చిల్డ్రన్స్ ని నెలకు రూ.20600 వేల రూపాయలు ఉద్యోగాలు చేస్తున్నారు మూడు సంవత్సరాలు కన్సాల్టెడ్ పే కింద అపాయింట్ చేసుకున్నారు. వాస్తవం వారిని రెగ్యులర్ ఉద్యోగులుగా నియమించాలని కోరుకుంటున్నామని కోరారు. ఆర్టీసీలో కార్మికులు రిటైర్మెంట్ కావడం వల్ల పని భారం పెరిగి కార్మికులు మహిళలు పురుషులు అనకుండ 10 గంటలు 12 గంటలు చేస్తూ చాలా ఇబ్బందులు పడుతున్నటువంటి సందర్భాన్ని మీ దృష్టికి తీసుకొస్తున్నానని తెలిపారు. సీఎం ను కలవడానికి ఎన్నోసార్లు అపాయింట్మెంట్ అడిగినా కూడా మాకు ఇవ్వడ%శీ% లేదని దయచేసి మీరు చొరవ తీసుకొని ఒకసారి మిమ్మల్ని కలిసే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు సుద్దాల సురేష్ పేర్కొన్నారు.



## పెద్ద కొండూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షునిగా గూడూరు బాలవర్ధన్ రెడ్డి ఎన్నిక

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : చౌటుప్పల్ మండలం పెద్ద కొండూరు గ్రామం లో బుధవారం జరిగిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది పెద్ద కొండూరు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షునిగా గూడూరు బాలవర్ధన్ రెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కీ కృషి చేస్తానని నాకు ఈ అవకాశం కల్పించిన పెద్ద కొండూరు కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలియజేస్తూ మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు కోమటి రాజగోపాల్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేస్తూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బద్దం కొండల్ రెడ్డి మాజీ సర్పంచ్ బద్దం పాండు రెడ్డి మండల ప్రచార కార్యదర్శి నరసింహారెడ్డి కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి బద్దం భూపాల్ రెడ్డి నారాయణరెడ్డి వాకిటి రాజేందర్ రెడ్డి గూడూరు నవీన్ రెడ్డి బద్దం ప్రవీణ్ రెడ్డి వాకిటి వెంకట్ రెడ్డి, పిన్నింటి శ్రీనివాసరెడ్డి,బోడపట్ల నారాయణరెడ్డి మరియు నా ఎన్నిక కు సహకరించిన పెద్దలకు మండల పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్, మాజీ జెడ్పిటిసి చిలుకూరు ప్రభాకర్ రెడ్డి, పబ్బు రాజు గౌడ్ కీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను



## స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జులై 24జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో జరిగినటువంటి బిసి ఐక్యత సంఘ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కోరుకుంటూ అలాగే బీసీలు ఏ పార్టీలో ఉన్న వారిని గెలిపించుకోవాలని బిసి ఐక్యత సంఘం సమావేశంలో తీర్మానించడం అయినది. అలాగే సంఘ అధ్యక్షులు రొట్టె శ్రీధర్ ని రెండవసారి అధ్యక్షునిగా ఎన్నుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో బీసీ సంఘాల మాజీ సర్పంచులు, మాజీ మండల అధ్యక్షులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, కుల సంఘాల అధ్యక్షులు పాల్గొనడం జరిగింది...




## ఘనంగా బి.ఆర్.యస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి జులై 24 : జగిత్యాల జిల్లా రాయికల్ మండల మరియు పట్టణ బి.ఆర్.యస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక రాయికల్ మండల కేంద్రంలో బి.ఆర్.యస్ శ్రేణులతో కలిసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక బస్టాండ్ వద్ద కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు బర్కం మల్లేష్, ఎలిగేటి అనిల్ కుమార్, కో ఆర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి మహేష్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు మారంపెల్లి సాయికుమార్ , కన్నక మహేందర్, మాజీ ప్రజా ప్రతినిధులు రాజేందర్ గౌడ్, నీరటి శ్రీను, చంద్రశేఖర్, నాయిని శ్రీనివాస్ గౌడ్, నాయకులు శ్రీరాముల సత్యనారాయణ, రమాపతిరావు, లింగం గౌడ్, సంతోష్ రావు, సత్యం గౌడ్ , కంటే గంగారం, అడపట్ల లక్ష్మణ్, కొత్తపల్లి ప్రసాద్, భూక్య లక్ష్మీ , నీలి గంగన్న, రాంచంద్రం, వినోద్, మహేష్, భూపతి హరిష్, రవీందర్, భూక్య శంకర్, సురేష్, లక్ష్మణ్, దారవత్ శ్రీను,అజ్జు, గంగాధర్, చిన్న, లక్ష్మీ నారాయణ రజినీకాంత్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కల్వకుర్తి పోలీస్ స్టేషన్ ను అకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్

కల్వకుర్తి జూలై 24 వార్త మిర్రర్ ప్రతినిధి:-నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ కల్వకుర్తి పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పి వైభవ్ గైక్వాడ్ ఉదయం జిల్లా ఎస్పీ ఎటువంటి సమాచారం లేకుండా,ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది.తనిఖీలలో భాగంగా పోలీస్ స్టేషన్ లోని వివిధ రికార్డు లను పరిశీలించడం జరిగింది. పోలీస్ స్టేషన్ లోని రిసెప్షన్ రిజిస్టర్,పోలీస్ స్టేషన్ కి వచ్చే పిటిషన్ లను నమోదు చేస్తున్నారా లేదా రోజుకి ఎన్ని పిటిషన్ లు వస్తున్నాయి వాటిని ఏ విధంగా పరిష్కరిస్తున్నారు.అని రిసెప్షన్ మహిళా కానిస్టేబుల్ మహాలక్ష్మి అడిగి తెలుసుకొని తగు సూచనలు ఇవ్వడం జరిగింది.తదుపరి పోలీస్ స్టేషన్ లాకప్ రూమ్ ని పరిశీలించడం జరిగింది. లాకప్ రూమ్ ని ఏ విధంగా నిర్వహిస్తున్నారని డ్యూటీ లో వున్న హెడ్ కానిస్టేబుల్ ని అడిగి తగిన సూచనలు ఇవ్వడం జరిగింది. డ్యూటీ లో వున్న ప్రతి ఒక్కరు యూనిఫామ్ ని సరిగ్గా సరియైన విధంగా నిబంధనలకు అనుగుణంగా ధరించాలని అన్నారు.సీఐ నాగార్జున,డిఎస్పి వెంకటరెడ్డి తో మాట్లాడుతూ ఇటీవల జరిగిన దొంగతనాల ఇన్వెస్టిగేషన్ ఎంత వరకు వచ్చిందని తెలుసుకున్నారు. కల్వకుర్తి పట్టణం లో జరిగిన దొంగతనాలను చేధించి, దొంగతనాలు జరగకుండా పెట్రోలింగ్ చేయాలనీ సూచించారు.పోలీస్ స్టేషన్ ఆవరణ పరిశీలించి వర్షాకాలంలో పెరిగే పిచ్చి మొక్కలను తొలగించి, దోమలు లేకుండా చేసి పోలీస్ స్టేషన్ పరిసరాలు శుభ్రంగా ఉంచాలని



సూచించారు..కల్వకుర్తి పట్టణం శరవేగం గా అభివృద్ధి చెందుతున్న పట్టణం ఇందులో కాలనీ లు పెరుగుతుండడం తో కొన్ని కాలనీలు దూరంగా ఉండి జనసంచారం తక్కువగా వున్న ప్రాంతాలలో తప్పకుండ ఆయా కాలనీ ప్రజలు,కాలనీ సంఘాలు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## మిర్యాలగూడలో ఘనంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ జన్మదిన వేడుకలు

మిర్యాలగూడ , జూలై 24:-( వార్త మిర్రర్) బిఆర్ఎస్ వర్కింగ్ అధ్యక్షులు కెటిఆర్ జన్మదిన వేడుకలు మిర్యాలగూడ పట్టణ బిఆర్ఎస్ కార్యాలయం లో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ఆధ్వర్యములో గురువారం బిఆర్ఎస్ నియోజకవర్గ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారి కేకును మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, బిఆర్ఎస్ నియోజకవర్గ యువనాయకులు నల్లమోతు సిద్ధార్ధ కట్ చేసి పార్టీ శ్రేణులకు తినిపించి కెటిఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కెటీఆర్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని అదేవిధముగా ఆ భగవంతుడు నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని రాబోయే కాలములో తెలంగాణా రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను నేరేవేర్చే దాంట్లో ప్రధాన భూమిక పోషించాలని దేవుణ్ణి ప్రార్ధించారు. కార్యక్రమములో దుర్గంపూడి నారాయణరెడ్డి, చింతరెడ్డి శ్రీనివాసరెడ్డి, ధనావత్ చిట్టిబాబునాయక్, బైరం సంపత్, ఏం.డి.యూసుఫ్, ఎడవెల్లి శ్రీనివాసరెడ్డి, మగ్దుం భాష, ఇలియాస్, మాజీద్, ధనావత్ బాలాజీనాయక్, పెద్ది శ్రీనివాస్ గౌడ్, కుందూరు వీర కోటిరెడ్డి, అంగోతు హాతిరాం నాయక్, పోకల రాజు, కట్ట మల్లేష్ గౌడ్, రాములు గౌడ్, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, బొగ్గు జానయ్య, ఎండి షోయబ్, ఎర్రమళ్ళ దినేష్, ఐల వెంకన్న, పేరాల కృపాకర్రావు, గంధం సైదులు, కొత్త మర్రెడ్డి, శిరసనగండ్ల ఈశ్వర చారి, దైద వెంకటేష్, సాదినేని శ్రీనివాసరావు, పూనాటి లక్ష్మీనారాయణ, అన్నపర్తి గంగాధర్, నంద్యాల శ్రీరామ్ రెడ్డి, తిరందాసు విష్ణు, అంజనరాజు, కనకయ్య, షహనాజ్ బేగం, పెండ్యాల పద్మ, కోదాటి రమ, ధనమ్మ, స్వర్ణలత, బాచి, మీసాల జగదీష్, పీసీకే ప్రసాద్, లాలు అహ్మద్, కొండారపు బ్రదర్స్,



నాగేంద్ర చారి, గయాస్, పద్మశెట్టి కోటేశ్వరరావు, చిన్నం రమేష్ బాబు, అంజి, చిన్న, కోలా రామస్వామి, బాలాజీ నాయక్, ముని, బల్లెం అయోధ్య, గంటా శ్రావణ్ రెడ్డి, గంగుల బిక్షం, గోపాలరావు, గౌరీ శ్రీనివాస్, ఎలుగుబెల్లి నాగరాజు, నాగరత్నం, విక్టర్, బారెడ్డి అశోక్ రెడ్డి, సాయన్న, రవీందర్ నాయక్, దుర్గాప్రసాద్, శ్యాంసుందర్ రెడ్డి, లింగరాజు, భీమ్లా నాయక్, జక్కా నాగేశ్వరరావు, ఎర్ర శ్రీను, బాల సత్యనారాయణ, హరిబాబు, ధనావత్ వెంకటేశ్వర్లు నాయక్, రాము, రఫీ బాయ్, చందు యాదవ్, చింటూ, తిరుమలగిరి వజ్రం, నరేష్, కొంచెం రాజ్ కుమార్, శ్రీనాథ్, సాయి, సంతోష్ రెడ్డి, జానకి రెడ్డి, ఏసు, షేక్ ఫయాజ్ పాల్గొన్నారు

## ఉస్మానియా జర్నలిజం విభాగంలో నైపుణ్యాలకు సంబంధించి వర్క్‌షాప్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జూలై 24 ...మీడియా వ్యవస్థలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ కీలక భూమిక పోషిస్తూ ఉంది. కృత్రిమ మేధస్సు కారణంగా ఎన్నో సవాళ్లు కూడా ఎదురవుతూ ఉన్నాయి. విద్యార్థులను వీటన్నింటికీ సిద్ధం చేయాలనే లక్ష్యంతో గురువారం ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని జర్నలిజం విభాగంలో ఒక రోజంతా వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సెషన్ %ూణ×=ూ% ( ఫర్ డిజిటల్ రెడినెస్ అండ్ అడ్వాన్స్‌మెంట్)లో భాగంగా నిర్వహించారు. దీన్ని ఆపర్చునిటీ ఫండ్: ఆసియా-పసిఫిక్ ద్వారా ప్రారంభించారు. దీనికి %+శీశ్రీవ.శీత్ర%, ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ మద్దతు ఇస్తోంది. ఉస్మానియా విశ్వవిద్యాలయం %ఘ్ఖూజాూణూ% మద్దతుతో నిర్వహిస్తూ ఉంది.ఈ వర్క్‌షాప్‌కు సీనియర్ జర్నలిస్ట్, ఫ్యాక్ట్-చెక్ ట్రైనర్ సుధాకర్ రెడ్డి ఉడుముల నాయకత్వం వహించారు. ఆయన హైదరాబాద్‌లోని టైమ్స్ ఆఫ్ ఇండియాలో ఎడిటర్ (ఇన్వెస్టిగేషన్స్)గా ఉన్నారు. పరిశోధనాత్మక జర్నలిజం, యుద్ధ ప్రాంతాల నుండి రిపోర్టింగ్‌లో 28 సంవత్సరాలకు పైగా అనుభవం ఉన్న సుధాకర్ రెడ్డి ఉడుముల ఈ సెషన్ లో ఎన్నో విషయాలను విద్యార్థులతో పంచుకున్నారు. వాస్తవ ప్రపంచ ఉదాహరణలను వివరించారు సుధాకర్ రెడ్డి ఉడుముల. జర్నలిజంలో టూల్స్ ఉపయోగాలు, ప్రభావవంతమైన ప్రాంప్ట్‌లను ఎలా రూపొందించాలో, జనరేటివ్ ప్లాట్‌ఫారమ్‌లను ఉపయోగిస్తున్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆయన వివరించారు. డీప్‌ఫేక్‌లను గుర్తించడం, మల్టీమీడియా కంటెంట్‌ను ధృవీకరించడం, న్యూస్‌రూమ్‌లలో ద్వారా ఎదురయ్యే సవాళ్లను అర్థం చేసుకోవడం వంటి పద్ధతులను విద్యార్థులకు పరిచయం చేశారు.ఈ సెషన్ లో ప్రయోజనాలపై మాత్రమే కాకుండా దాని పరిమితులపై కూడా దృష్టి సారించారు. ముఖ్యంగా తప్పుడు సమాచారం, ఎడిట్ చేసిన విజువల్స్ ను గుర్తించడంపై పలు సలహాలు, సూచనలు అందించారు. సాధనాలను బాధ్యతాయుతంగా ఉపయోగించాల్సిన




అవసరాన్ని, వాస్తవాలను ధృవీకరించడంలో తీసుకోవాల్సిన నిర్ణయాల ప్రాముఖ్యతను కూడా సుధాకర్ రెడ్డి ఉడుముల వివరించారు.ఫ్యూచర్ ఏజెంట్ గురించి, ప్రస్తుత సాధనాలతో ఏర్పడే సమస్యల గురించి, మనం ఊహించుకునే అంశాలు లాంటి వాటి గురించి చర్చించారు. సహాయక వర్క్‌ఫ్లోల నుండి ఇంటిగ్రేటెడ్ మోడల్‌లకు ఎలా మారుతుందో కూడా ఆయన వివరించారు.శిక్షణ పూర్తయిన 50 మందికి పైగా విద్యార్థులు సర్టిఫికెట్‌లను అందుకున్నారు. ఇంటరాక్టివ్ కార్యకలాపాలు, హ్యాండ్స్-ఆన్ టాస్క్‌లు ఈ సెషన్‌లో భాగంగా ఉన్నాయి. భారతదేశంలో నిజాన్ని ప్రజలకు తెలియజే యడానికి జర్నలిజం ఓ ముఖ్యమైన రంగం. అలాంటి రంగాలలో పని చేస్తున్న వారు మీద అవగాహన చాలా ముఖ్యమని తెలియజేయడం ఈ వర్క్‌షాప్ లో భాగం.

## అక్రమ అరెస్టులతో రాష్ట్ర ప్రభుత్వము పోరాటాన్ని ఆపలేదు

**యూఎస్ఎఫ్ ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు మహమ్మద్ సొభన్**

దేవరకొండ జూలై 24 వార్త మిర్రర్ :భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ (యుఎస్ఎఫ్ఐ) నల్గొండ కమిటీ ఆధ్వర్యంలో నిన్న యుఎస్ఎఫ్ఐ ఛలో సెక్రటేరియట్ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపునిస్తే 23 జిల్లాలో యుఎస్ఎఫ్ఐ నాయకత్వాన్ని అర్ధరాత్రి ముందస్తుగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ అలాగే సెక్రటేరియట్ ముట్టడికి వెళ్లిన తెలంగాణ రాష్ట్రం నాయకత్వం పట్ల కర్కశంగా వ్యవహరిస్తూ వారిని అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ దేవరకొండ బస్ స్టాప్ వద్ద నిరసన చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి విద్యారంగాన్ని అభివృద్ధి చేయాల్సింది పోయి పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని, తెలంగాణ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న టీచర్, ఎంఈఓ,డిఇఓ,పోస్టులను భర్తీ చేయాలని, ప్రభుత్వ విద్యారంగ అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేయాలని, ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని, అద్దె భవనాల్లో కొనసాగుతున్న సంక్షేమ హాస్టల్స్ మరియు గురుకులాలకు సొంత భవనాలు ఏర్పాటు చేసి విద్యార్థులకు తక్షణమే సరైన మౌలిక సదుపాయాలు కల్పించాలని, మరియు ఇతర విద్యారంగ సమస్యల పరిష్కార డిమాండ్లతో ఛలో సెక్రటేరియట్ కార్యక్రమానికి పిలుపునిస్తే




దానిని విఫలం చేయడానికి ముందస్తుగా అరెస్టు చేసిన నాయకత్వాన్ని విడుదల చేయాలి. పైన తెలిపిన డిమాండ్లను పరిష్కరించాలని భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ యుఎస్ఎఫ్ఐ నల్గొండ కమిటీ కోరుతుంది.ఈ కార్యక్రమంలో జి కృష్ణ టి జానీ ఎ అరవింద్ బి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు

చందంపేట జూలై 24 వార్త మిర్రర్ చందంపేట మండలంలో బిఆర్ఎస్ మండల నాయకులు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ ఐటి శాఖ మంత్రి వర్యులు కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు చందంపేట బీఆర్ఎస్ మండల నాయకులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని అభివృద్ధి తెలంగాణ రాష్ట్రంలో ఐటీ రంగాన్ని ఎంతో అభివృద్ధి స్థానంలో నిలిచిన ఘనత కేటీఆర్ ది రాష్ట్రంలో యువతకు స్వయం ఉపాధి కల్పిస్తూ ఐటి రంగాన్ని అభివృద్ధి పథంలో తెలంగాణ రాష్ట్ర ని వివిధ దేశాలు ఆదర్శంగా తీసుకునేలా చేసిన మాజీ తెలంగాణ ఐటి శాఖ మంత్రివర్యులు జన్మదిన వేడుకలు చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు జార్పుల లోక్య నాయక్ రామావత్ శంకర్ బోయపల్లి శీను సత్యనారాయణ తరి గోవర్ధన్ అందుగుల సైదులు ఇస్లావత్ బాలవర్ధిరాజ్ గోసుల శివ జబ్బు శ్రీశైలం శంకర్ ప్రశాంత్ యాదగిరి అంజి తదితరులు పాల్గొన్నారు.



## మహేశ్వరం మండల్ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న పంతంగి రాజ్ భూపాల్ గౌడ్

**రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి.. శ్రీరాములు అందెల**

వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, జూలై 24: మహేశ్వరం నియోజకవర్గం కందుకూర్ మండల్ బిజెపి అధ్యక్షుడు యదీష్ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా నిర్వహించి నటువంటి విస్తృత స్థాయి సమావేశంలో ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల ప్రబారి పాపారావు జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల బిజెపి కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు , హాజరై రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని రాష్ట్ర నాయకులకు, జిల్లా నాయకులకు, మండల మాజీ ప్రజా ప్రతినిధులకు, మండల నాయకులకు దిశా నిర్దేశం చేశారు. బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు బోసుపల్లి ప్రతాప్ జాతీయ కిసాన్ మోర్చా సభ్యులు పాపయ్య గౌడ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడారి జంగయ్య యాదవ్, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, మండల స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్ అనంతయ్య గౌడ్, బిజెపి మరియు బీజేవైఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కేంద్రమంత్రి అమిత్ షాను కలిసిన రాంచందర్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ జూలై 24... తెలంగాణ బిజెపి నూతన అధ్యక్షుడిగా ఇటీవల ఎన్నికైన ఎన్. రాంచందర్ రావు కేంద్ర హెూంమంత్రి అమిత్ షా ను ఢిల్లీలో గురువారం కలిశారు. బిజెపి సిద్ధాంతాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లేందుకు, గ్రామస్థాయిలో పార్టీ కార్యకలాపాలను మరింత ఉత్సాహంగా కొనసాగించి తెలంగాణ అంతటా బిజెపిని విస్తరించేందుకు తన దృఢ నిబద్ధతతో ముందుకు తీసుకెళ్తానని రాంచందర్ రావు ఈ సందర్భంగా వివరించారు.



## ఈ నెల 27న కుమ్మరల శ్రావణమాసం తొలి బోనం జాతర

మిర్యాలగూడ , జూలై 24:- (వార్త మిర్రర్) మిర్యాలగూడ మండలం వేంకటాద్రిపాలెం గ్రామంలో కన్వీనర్ మల్లిక%శీ%టి వెంకటయ్య ఆధ్వర్యంలో కరపత్రాలు ఆవిష్కరించారు. బోనాలకు కుమ్మర యువకులు, శాలివాహ్నులు ప్రతి ఒక్కరూ పెద్దఎత్తున దర్వేసుపురం రేణుకా ఎల్లమ్మ తల్లి దగ్గర ఈ నెల 27న హాజరు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏడుకొండలు వెంకటేశం, మిర్యాలగూడ కన్వీనర్ వెంకటయ్య, కో కన్వీనర్లు శిరీశాల నాగయ్య, గుమ్మదేల్లి వెంకటయ్య, నర్లకంటి సుధాకర్, బొడ్డుపల్లి శ్రీను, ఖమ్మంపాటి శ్రీను, అమటి గుర్వయ్య, సభ్యులు కొలుపోలు ఆంజయ్య, మల్లికంటి అంజయ్య, యాదయ్య, చిన్న అంజయ్య, యాదయ్య, ఖమ్మం పాటి మమత పాల్గొన్నారు



## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు జన్మదిన శు భాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు, సిద్ధార్థ

మిర్యాలగూడ జూలై 24:-( వార్త మిర్రర్) బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన%శీ% సందర్భంగా హైదరాబాద్ లో కేటిఆర్ నివాసంలో గురువారం మిర్యాలగూడ బీఆర్ఎస్ యువ నాయకులు నల్లమోతు సిద్ధార్థ, మాజీ శాసనసభ్యులు నల్ల మోతు భాస్కర్ రావుతో కలిసి వెల్లి పుష్పగుచ్ఛమిచ్చి కేటీఆర్ కు హార్దిక జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, ఆనందాలతో వర్ధిల్లాలని భవిష్యత్తులో రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను తీర్చే బాధ్యతను వారికి ప్రసాదించాలని భగవంతునికి ప్రార్థించారు.



## పాఠశాల వంటను ప్రైవేటు సంస్థలకు అప్పగించే విధానాన్ని విరమించుకోవాలి

మిర్యాలగూడ, జూలై 24:- (వార్త మిర్రర్)మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం మిర్యాలగూడ సబ్ కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్ శర్మకు ఏఐటీయూసీ అనుబంధ వర్కర్ యూనియన్ డివిజన్ అధ్యక్షులు ఎండి సయ్యద్ ఆధ్వర్యంలో దిరావత్ లింగానాయక్, వెంకన్న, రాణి, కుమారి, ఆదిలక్ష్మి, ఎల్లమ్మ, కృష్ణవేణి, కనకమ్మ ,సుమతి లు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సయీద్ మాట్లాడుతూ సెంట్రలైజ్డ్ కిచెన్ విధానం ద్వారా పాఠశాల వంట కార్యక్రమాన్ని ప్రైవేట్ సంస్థలకు అప్పగించే విధానాన్ని విరమించుకోవాలన్నారు. వంటలు చేయడానికి ఎవరూ రాని రోజులలో ధైర్యం చేసి, వంట కార్మికులుగా గత 23 సంవత్సరాలుగా వంటలు చేస్తూ జీవనం సాగిస్తున్న వారి సర్వీసు దృష్ట్యా ఎవ్వరినీ తొలగించకుండా జిఓ జారీచేసి న్యాయం చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టిన రూ.10,000ల వేతనము చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కోడిగ్రుడ్లు ప్రభుత్వమే సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఇస్తున్న మెనూ, చార్జీలు సరిపోవడం లేనందున, మెనూ చార్జీలు రూ.25 లకు పెంచాలని, అదేవిధంగా గ్యాసు, వంట సరుకులు మొత్తం ప్రభుత్వమే సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకొని న్యాయం చేయాలన్నారు. కార్యక్రమం లో లక్ష్మమ్మ, బంటు రాజేశ్వరి, నాగమ్మ, మరియమ్మ, రహీమునిసా, విజయలక్ష్మి, సుజాత, లీలావతి, సత్యవతి, సరళ, పద్మ, లక్ష్మీ, నాగమణి, వెంకటమ్మ, ఎల్లమ్మ పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడు కొట్టడంతో విద్యార్థి ఆత్మహత్యాయత్నం

**పురుగుల మందు తాగిన రామావత్ సంతోష్**

**సంబంధం లేకుండా విద్యార్థులను కొడుతున్న వ్యాయామ ఉపాధ్యాయుడు**

**కొండమల్లేపల్లి లో సాయి సిద్ధార్థ ప్రైవేట్ పాఠశాల విద్యార్థి**

**స్పందించని పాఠశాల యజమాన్యం**





కొండమల్లేపల్లి జూలై 24 వార్త మిర్రర్ :ఉపాధ్యాయుడు మందలించి కొట్టడంతో మనస్తాపం చెంది విద్యార్థి పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలో సాయి సిద్ధార్థ ప్రైవేట్ పాఠశాలలో నాంపల్లి మండలం ముష్టిపల్లి రాజ్య తండా కు చెందిన రామావత్ కన్య- పద్మ నా కుమారుడు రామావత్ సంతోష్ సాయి సిద్ధార్థ ప్రైవేట్ పాఠశాలలో 7వ తరగతి చదువుతున్నాడు. గురువారం నాడు రోజువారీగా పాఠశాలకు వెళ్లే సంతోష్ పాఠశాల తిరుగు ప్రయాణంలో పాఠశాలలో సంబంధిత ఉపాధ్యాయుడు, వ్యాయామ ఉపాధ్యాయుడు కావాలనే చేయి చేసుకుంటూ ఇదేంటని సార్ విద్యార్థి అడిగిన మరల చేయి చేసుకోవడంతో మనస్థాపానికి గురైన సంతోష్ రాజ్య తండాలో వారి ఇంటి వద్ద ఉన్న పురుగుల మందును సేవించడం తో వ్యవసాయ పొలంలో పనులతో నిమగ్నమైన తల్లిదండ్రులకు సంతోష్ చెల్లెలు చరవాణి ద్వారా సమాచారం ఇవ్వడంతో తల్లిదండ్రులు హుటాహుటిన దేవరకొండ పట్టణంలో ప్రైవేటు హాస్పిటల్ లో చికిత్స చేపించినప్పటికీ సంబంధిత డాక్టర్లు మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ కు వెళ్లాలని సూచించడంతో రామావత్ సంతోష్ ను అంబులెన్స్ ద్వారా హైదరాబాద్కు తరలించారు. సంతోష్ వాళ్ళ అమ్మ మాట్లాడుతూ పాఠశాలలో ఉపాధ్యాయుల తీరు ఏమాత్రం బాగోలేదని విద్యార్థి పై ప్రస్తుత వ్యాయామ టీచర్ పలుమార్లు సంబంధం లేకుండా కొడుతున్నారని వార్తలు తరచుగా పిల్లలు చెబుతున్నారని ఈరోజు కూడా సరైన కార్యాలయం కారణంగా తమ కుమారుని కొట్టడంతో మనస్థాపానికి గురై బృగాల మందు తాగాడని తల్లి ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే విషయమై పాఠశాల యజమాన్యానికి చరవాణి ద్వారా వివరణ కోరగా వారికి ఎటువంటి సమాచారం లేదని వారు తెలుపడం గమనార్హం. అదేవిధంగా ఇంత జరుగుతున్న కనీసం పాఠశాల యజమాన్యం వారి ఉపాధ్యాయ బృందం పాఠశాల విద్యార్థిని పరామర్శించకపోగా సంబంధంలేని పొంతన లేని సమాధానాలు చెబుతున్నారని వారి బంధువులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దాడి చేసిన ఉపాధ్యాయునిపై పాఠశాల యజమాన్యం చర్యలు తప్పక తీసుకోవాలని వారి బంధువులు కోరారు.

# అడ్డగూడూరులో ఘనంగా కేటిఆర్ జన్మదిన వేడుకలు

అడ్డగూడూర్ మండల కేంద్రంలో తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్ కుమార్ గారి ఆదేశాల మేరకు తెలంగాణ మాజీ మంత్రి వర్యులు, సిరిసిల్ల శాసనసభ్యుడు కల్వకుంట్ల తారక రామారావు గారి జన్మదిన వేడుకలను అడ్డగూడూర్ మండల బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా బాణా సంచాలు కాల్చి మిఠాయిలు పంచి కేకును కట్ చేసి తారక రామారావు గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ చిప్పలపల్లి మహేందర్ నాథ్, మాజీ యంపిపి దర్శనాల అంజయ్య,మాజీ సింగిల్ విండో చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు, మాజీ యంపిటీసి పూలపెల్లి జనార్ధన్ రెడ్డి,మండల కో ఆప్షన్ మెంబర్ మాథాను ఆంథోని,బిసి సెల్ మండల అధ్యక్షులు కడారి సైదులు,నాయకులు పాశం విష్ణువర్ధన్ రావు,పట్టణశాఖ అధ్యక్ష కార్యదర్శులు నాగులపెల్లి దేవగిరి, గజ్జెల్లి రవి, మాజీ ఉప సర్పంచ్ వడకాల రణధీర్ రెడ్డి,బిఆర్ఎస్ మండల యువ నాయకులు పరమేష్ గూడెపు,బాలెంల బాబు మహాజన్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు జక్కుల యాదగిరి,బిఆర్ఎస్ మండల నాయకులు కన్నెబోయిన ఎలేంధర్,పూజారి సైదులు, సోమిరెడ్డి పురుషోత్తం రెడ్డి,బాలెంల అయోధ్య,ఇటికాల కుమార్,గూడెపు పరమేష్,బాలెంల పరుశరాములు,పోలేపాక అబ్బులు,బాలెంల నర్సింహ,మందుల కిరణ్,బోనాల మహేందర్, సూరారం పున్నం,బాలెంల మల్లేష్,బాలెంల సోమయ్య,తోట భాస్కర్ రెడ్డి,ఎల్లెంల



వీరస్వామి,శీలం ధావిద్,వెంపర్ల నర్సిరెడ్డి,గూడెపు నరేష్,గనగాని వెంకన్న, గూడెపు సురేష్, బొడిగే రఘ, నరేందర్,గుగ్గిల్లా భరత్,బాలెంల రామక్రిష్ణ,సూరారం రాజు,పనుమటి సతీష్ ఎలిజాల దయాకర్,,బాలెంల చైతు,కూతాటి గణేష్,బండారి శ్రీధర్, గొలుసుల నరేష్,బాలెంల సోమయ్య,,బోడ చింటు,బాలెంల బాబురావు,గూడెపు సుభద్ర తదితరులు పాల్గొన్నారు.,

# కాంగ్రెస్ ప్రభుత్వం రూపొందించిన బీసీ రిజర్వేషన్ బిల్లు కాదు,ముస్లిం రిజర్వేషన్ బిల్లు

**తెలంగాణ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారు మతపరమైన రిజర్వేషన్లు**

**జోడిస్తే రాజ్యాంగం ప్రకారం నిలబడదు: బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి సంగప్ప**

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి జులై 24చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో హెూటల్ హైవే 9 లో మీడియా సమావేశంలో బిజెపి సీనియర్ నాయకులు రాష్ట్ర అధికార ప్రతినిధి సంగప్ప మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రూపొందించిన బీసీ రిజర్వేషన్ బిల్లు కాదు అని ముస్లిం రిజర్వేషన్ బిల్లు అని అన్నారు. ఈ సమావేశంలో నల్గొండ జిల్లా బిజెపి అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి పాల్గొన్నారు.తనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో కామారెడ్డి కేంద్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లు ఏర్పాటు చేస్తామని ఇప్పుడు మాట తప్పారని ముస్లిం మైనార్టీలను 10% కలిపి బీసీ రిజర్వేషన్ బిల్లు రూపొందించారని తెలంగాణ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని తెలిపారు.మతపరమైన రిజర్వేషన్లు జోడిస్తే రాజ్యాంగం ప్రకారం నిలబడదు సెక్షన్ 285 ప్రకారం సవరణ చేసి పంపండి బీసీ బిల్లు పాస్ అవుతుందని తెలిపారు.రాజ్యాంగం ప్రకారం చట్టపరమైన బిల్లు చేయకుండా బీసీ బిల్లును బిజెపి పార్టీ వ్యతిరేకిస్తుందని తప్పుడు ప్రచారం చేస్తున్నారు.27 మంది బీసీలను కేంద్ర మంత్రులు చేసి,మూడు దఫాలుగా బీసీ వ్యక్తి నరేంద్ర మోడీని ప్రధానమంత్రి చేసిన చరిత్ర బిజెపి పార్టీదని, 42 శాతం బీసీలకు రిజర్వేషన్ చేసే వరకు కాంగ్రెస్ పార్టీపై బిజెపి పార్టీ కొట్లాడుతూనే ఉంటుందని తెలిపారు.దమ్ముంటే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ బిసి ముఖ్యమంత్రిని నిలబెడతామని హామీ ఇయ్యాలి. బీసీల ముసుగులో కాంగ్రెస్ పార్టీ జిహెచ్ఎంసి ఎన్నికల్లో ఎంఐఎం పార్టీ అభ్యర్థులకు పై కార్పొరేట్ స్థానాల్లో అప్పటి ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి కేటాయించాడు అని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షురాలు కడారి కల్పన యాదవ్, రూరల్ అధ్యక్షులు కైరం కొండ అశోక్,జిల్లా ఉపాధ్యక్షులు రమణగోని శంకర్,కంచర్ల గోవర్ధన్ రెడ్డి,మాజీ ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్ బాబు, రమణగోని దీపిక,కట్ట కృష్ణ,గుజ్జుల సురేందర్ రెడ్డి,బత్తుల



జంగయ్య గౌడ్,మన్నే ప్రతాప్ రెడ్డి,రిక్కల సుధాకర్ రెడ్డి, ఉడుగు వెంకటేశం గౌడ్,చినుకుని మల్లేశం, శాగ చంద్రశేఖర్ రెడ్డి,కడారి ఐలయ్య,ఉష్కాగుల నాగరాజు,పబ్బు వంశీ,పిల్ల బుచ్చయ్య,ఊదరి రంగయ్య, పాలెం అశోక్, కానుగు కొండల్,బుడ్డ సురేష్,పబ్బతి శేఖర్,పర్నే శ్రీనివాస్ రెడ్డి,పర్నే అంజిరెడ్డి,తూర్పునూరి నరసింహ,ఎర్రగోని మల్లేశం, బంగారు రమేష్,పర్నేశేఖర్ రెడ్డి,గోపగోని లింగస్వామి,వరగంటి భాను ప్రకాష్ 29 బూత్ అధ్యక్షులు ఇటికాల దామోదర్ రెడ్డి, కానుగు శేఖర్, లింగస్వామి,గణేష్,శివ శంకర్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..



## బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినం సందర్భంగా- వ్యవసాయ క్షేత్రంలో మొక్కలు నాటిన పోలే లోకేష్



నల్లగొండ వార్త మిర్రర్ ప్రతినిధి : బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ ఐటి మంత్రి కేటీ రామారావు జన్మదినం సందర్భంగా బిఆర్ఎస్ యువనేత పోలే లోకేష్ తన వ్యవసాయ క్షేత్రంలో మొక్కలు నాటారు, బిఆర్ఎస్ శ్రేణులతో కేక్ కట్ చేసి కేటీఆర్ కు జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు వారు సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ నాయకుడు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యాలకు అనుగుణంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా యువ నాయకుడిగా కల్వకుంట్ల తారక రామారావు ఎన్నో విజయాలు సాధించారని అన్నారు, జనహితమే తనహితంగా ముందుకు వెళ్తున్న ఆయన తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడం కోసం ఎన్నో ఆట్లుపోట్లను ఎదుర్కొన్నారని అన్నారు, ఐటీ రంగంలో తెలంగాణను అగ్రగామిగా నిలిపిన విజినరీ గల నాయకుడు కేటీఆర్ అని అన్నారు వారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు





## ఛాయా సోమేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన నల్గొండ ఎస్పీ శరత్ చంద్రపవర్

నల్గొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి... నల్గొండ పట్టణ సమీపంలో పానగల్ లో గల శ్రీ చాయ సోమేశ్వరాలయాన్ని గురువారం సాయంత్రం నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఛాయా సోమేశ్వరుడిని సందర్శించి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. సోమేశ్వర ఆలయ ఈ.ఓ రాపోలు బాలకృష్ణ స్వాగతం పలికి స్వామివారికి దగ్గరుండి ప్రత్యేక పూజలు చేయిం చారు. ఆలయ అర్చకుడు ఉదయ్ కుమార్ స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఎస్పీ మొక్కలు నాటి నీరు పోశారు. ఎస్పీని ఈ.వో బాలకృష్ణ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అజయ్ కుమార్ శర్మ, పోలీస్ అధికారులు, పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.